సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి...
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
శనివారం 15 మార్చి 2025 పేజీలు 8



**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా. 6:23 (శనివారం)
సెహరీ
ఉ. 4:58 (ఆదివారం)

# రాజకీయాలకు అతీతంగా సీఎం సహాయనిధి

పేద వర్గాలను ఆదుకుంటున్న ప్రభుత్వం మాది

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

2లో



వైసీపీ హయంలో జరిగిన అవినీతిపై ....

# సీఐడీ ఎంక్వైరీ కోరతా..

- మున్సిపల్ సొసైటీ లిమిటెడ్ కుంభకోణాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన కార్మికులు
- 22 ఏళ్ళ క్రితం చనిపోయిన వ్యక్తిపై కూడా రుణాలు తీసుకోవడంతో ఎమ్మెల్యే ఆశ్చర్యం
- కార్మికులకు జరిగిన అన్యాయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే





**గుడివాడ, మేజర్ న్యూస్ :** వైసీపీ హయంలో గుడివాడ నియోజకవర్గంలో జరిగిన అవినీతిని మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి సీఐడీ ఎంక్వైరీ కొరతానని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ మున్సిపల్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్‌లో జరిగిన కోట్లాది రూపాయల కుంభకోణాన్ని సొసైటీ కార్మికులు శుక్రవారం ఉదయం ఆయన స్వగృహంలో ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకువచ్చారు. సొసైటీలో జరిగిన అవినీతిని సభ్యులు ఎమ్మెల్యే రాముకు తెలియజేశారు. 22ఏళ్ల క్రితం చనిపోయిన వ్యక్తిపై కూడా 2022లో 10 లక్షల రుణం తీసుకున్నారని కార్మికులు చెప్పడంతో ఎమ్మెల్యే రాము ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సభ్యులతో కలిసి సత్య నారాయణపురములోని సొసైటీ కార్యాలయా నికి వెళ్లిన ఎమ్మెల్యే రాము రుణాల

2లో



మాజీ ఎంపీ జీవీఎల్ నివాసంలో ..

# హోలీ సంబరాలు

ముఖ్య అతిథులుగా హాజరైన కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్, బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి

2లో



# వైభవంగా అద్దంకి నాంచారమ్మ జాతర

మోపిదేవి, మేజర్ న్యూస్ : మోపిదేవి మండలంలోని పెదప్రోలులో వేంచేసి ఉన్న శ్రీ అద్దంకి నాంచారమ్మ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. ఉదయం అమ్మవారిని విశేష అలంకరణ చేయగా, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. కోరిన కోర్కెలు తీరుస్తూ సంతాన ప్రదాయినిగా పేరొందిన నాంచారమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లు, ఇతర వాహనాల్లో తరలివచ్చి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. వార్షిక జాతర మహోత్సవం పురస్కరించుకుని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

మిగతా 2లో

# కూటమి ప్రభుత్వానికి ప్రజల సంక్షేమమే ముఖ్యం

## 22వ వార్డులో ప్రజా వేదిక నిర్వహించిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము





**గుడివాడ, మేజర్ న్యూస్ :** సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి ప్రజల సంక్షేమమే ముఖ్యమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ పట్టణం 22వవార్డులో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో గురువారం ఉదయం ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైలు పేటలో ఏర్పాటు చేసిన ప్రజా వేదిక శిబిరంలో కూటమి శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే రాము ప్రజల నుండి సమస్యల అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే పలు సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకున్నారు. అనంతరం ద్విచక్ర వాహనంపై వార్డులో ఎమ్మెల్యే రాము పర్యటిస్తూ ప్రజలతో మాట్లాడారు. నేడు తన దృష్టికి వచ్చిన సమస్యల్లో అత్యధిక సమస్యలను తక్షణమే పరిష్కరించామని ఆర్థికపరమైన సమస్యలను త్వరగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, 22వ వార్డు టిడిపి నాయకులు నాయకులు ఆకారపు రాజేష్, సౌకత్ జానీ, గుడివాడ తెలుగుదేశం పార్టీ నాయకులు పంద్రాజు సాంబశివరావు, చేకూరు జగన్మోహనరావు, కొడాలి బాలు, గద్దం ప్రకాష్ దాస్, పురపాలక సంఘ, సచివాలయ ఉద్యోగులు, పెద్ద సంఖ్యలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.



### ప్రభుత్వ నిధులతో జరిగే పనుల ప్రారంభోత్సవానికి

# ఎమ్మెల్యే కుమారుడు అర్హుడా ?



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ నిధులతో జరిగే పనులు, ప్రభుత్వ కార్యక్రమాల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కుమారుడు మండలి రాజా అర్హుడా అని వైసీపీ అభిమాని గౌతమ్ శుక్రవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. మనం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వ్రాగాసిన రాజ్యాంగం ద్వారా నిర్మితమైన ప్రజాస్వామ్య వ్యవస్థ లో ఉన్నామా లేక నియంతృత్వ రాజరికంలో ఉన్నామో అర్థం కావడం లేదని, ప్రభుత్వ నిధులతో ప్రారంభించే పనుల ప్రారంభోత్సవానికి నిబంధనల మేర ప్రజా ప్రతినిధులు లేదా సంబంధిత అధికారులు మాత్రమే అర్హులై ఉండగా మన నియోజకవర్గంలో మాత్రం యదేచ్ఛగా నిబంధనల ఉల్లంఘన కొనసాగుతూనే ఉందని. డిజాస్టర్ మేనేజ్మెంట్ ఫండ్స్ తో చల్లపల్లి మండలం లక్ష్మీపురం నుండి మాజేరు వరకు గుండేరు మేజర్ డ్రైన్ లో కిక్కిస తొలగింపు పనులను నిన్న ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ కుమారుడు వెంకట్రామ్ ప్రారంభించినట్లు వాట్సాప్ గ్రూపులలో రావటం చూస్తుంటే మన నియోజకవర్గంలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతుందని వైసీపీ అభిమాని గౌతమ్ తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్, అధికారులు ప్రజలకు బహిరంగ వివరణ ఇవ్వాలని గౌతమ్ డిమాండ్ చేశారు.

# చల్లపల్లి లయన్స్ క్లబ్ సేవలు స్ఫూర్తిదాయకం





**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి లయన్స్ క్లబ్ సేవలు స్ఫూర్తిదాయకమని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ గద్దె శేషగిరి అన్నారు. గవర్నర్ అధికారిక పర్యటన సందర్భంగా శుక్రవారం చల్లపల్లి లయన్స్ క్లబ్ మల్టీపర్పస్ సర్వీస్ సెంటరులో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 27 సంవత్సరాల నుంచీ చల్లపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్షల్లో 8వేల మందికి పైగా కంటిఆపరేషన్లు చేయించిన ఘనత చల్లపల్లి క్లబ్ ప్రతినిధులదేనన్నారు. చల్లపల్లిలో మల్టీపర్పస్ సర్వీస్ సెంటరు ఏర్పాటుచేసుకుని వినూత్న సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చల్లపల్లి క్లబ్ ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. లయన్స్ సేవా కార్యక్రమాల్లో మరింతమంది ప్రజల్ని భాగస్వాములను చేయాలని కోరారు. చల్లపల్లిలో క్లబ్ ఏర్పాటుచేసిన నాటినుంచీ నేటివరకూ సేవలందిస్తున్న చార్జర్ సభ్యులను పేరుపేరునా పిలిచి లయన్స్ ఇంటర్నేషనల్ బ్యాడ్జీలతో సత్కరించారు. క్లబ్ అధ్యక్షుడు రాయపాటి రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వైపీసీ.ప్రసాద్, పాస్ట్ జీఏటీ వైస్ చైర్పర్సన్ సిహెచ్. శ్రీనివాసరెడ్డి, జీఎస్టి డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ ఎం.చక్రధర్, కొల్లి ఎన్వీఆర్ కె.ప్రసాద్ రీజియన్ ఛైర్పర్సన్ ఉపద్రష్ట రాంబాబు, చల్లపల్లి క్లబ్ కార్యదర్శి కస్తూరి ప్రసాద్, కోశాధికారి ముమ్మనేని నాని, జిల్లా నేత నర్రా సాయిబాబు, మాజీ అధ్యక్షులు టి.సాంబశివరావు, ఎస్ఏ. భాషా, మోపిదేవి వెంకటేశ్వరరావు, కొల్లిపర మధు, వరదా హరిగోపాల్, కొక్కిలిగడ్డ మణిప్రభాకరరావు, దావులూరి ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు. గవర్నర్ అధికారిక పర్యటన సందర్భంగా జరిగిన సేవా కార్యక్రమాల్లో చిరువ్యాపారులకు గొడుగులు, నిరుపేద వికలాంగురాలికి రూ.5 వేల నగదును గవర్నర్ శేషగిరి చేతులమీదుగా అందచేశారు.



## ప్రెసిడెంట్ గరికిపాటి శ్రీనివాసరావుకి ఘన నివాళులు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** వేకనూరు మాజీ ప్రెసిడెంట్ గరికిపాటి శ్రీనివాసరావు సేవలు మరువలేనివని అవనిగడ్డ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వేకనూరు గ్రామంలో శ్రీనివాస రావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. శ్రీనివాసరావు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన 18వ వర్ధంతి కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొని గ్రామ సర్పంచిగా గ్రామానికి చేసిన సేవలను కొనియాడారు. సర్పంచ్ గా ఉన్న సమయంలో గ్రామం అన్ని రంగాలలో ముందుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది మాదివాడ వెంకట కృష్ణారావు, గాజుల మురళీకృష్ణ (భుట్టో) మాజీ జడ్పిటిసి కొల్లూరి వెంకటేశ్వరరావు కోడూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బండే శ్రీను వైఎస్ఆర్సిపి నాయకులు గరికిపాటి వెంకటేశ్వరరావు లతోపాటు పలువురు నేతలు గ్రామ పెద్దలు పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

## నిర్మానుషముగా ప్రధాన రహదారి

### పెరుగుతున్న వేసవి సెగలు... నిర్మానుష్యంగా రహదారులు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** వాతావరణంలో మార్పులు సంభవించి జరుగుతున్న వ్యాసవి సెగలతో ప్రధాన రహదారులన్నీ నిర్మానుష్యగా గోచరిస్తున్నాయి. గత వారం రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు రోజు రోజుకి పెరిగిపోతున్నాయి. దీనితో పది గంటల దాటిన తర్వాత ప్రజలు ఎవరు రోడ్డు ఎక్కడం లేదు ప్రభుత్వ కార్యాలయాలసైతం పలు పనులపై వచ్చే ప్రజలు రావటం మానేసి సాయంత్రం నాలుగు గంటల తర్వాత బయటకు వస్తున్నారు. దీనితో అవనిగడ్డ నాగాయలంక ప్రధాన రహదారి జనసంచారము లేక నిర్మానుషంగా మారినది. చల్లని పానీయాలు సేవించేటందుకు మాత్రం తప్పనిసరి పరిస్థితులలో డ్రింక్ షాపులకు చేరుతున్నారు పగటి ఉష్ణోగ్రతలు 39 డిగ్రీలు చేరుకోవడంతో ఏప్రిల్ మే నెలలో ఉష్ణోగ్రతలు ఏ విధంగా ఉంటాయో అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు



**కంచికచర్ల మార్చి 14 మేజర్ న్యూస్ :** సమైక్యతకు అద్దం పట్టే హోలీ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని కోగంటి బాబు అన్నారు. రంగుల పండుగ 'హోలీ' సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కోగంటి మండల ప్రజలందరికీ శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోగంటి మాట్లాడుతూ అందరూ ఐకమత్యంగా జరుపుకునే హోలీ పండుగ మన జీవితాల్లో కొత్త రంగులు నింపాలని, ఈ రంగుల పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. హోలీ పండుగను రసాయనాలు ఉపయోగించి కలుషితం చేయవద్దని ఈ సందర్భంగా ప్రజలందరికీ కోగంటి విజ్ఞప్తి చేశారు. కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాలు జరుపుకునే ఈ పండుగ సమైక్యతకు అద్దం పడుతుందని అభిప్రాయపడ్డారు. అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని కోగంటి భరోసా ఇచ్చారు. ఈ హోలీ పండుగ అందరి కుటుంబాల్లో ఆనందోత్సాహాలు నింపాలని కోరుకుంటూ ప్రజలందరికీ మండల పార్టీ అధ్యక్షుడు కోగంటి బాబు మరోసారి హోలీ శుభాకాంక్షలు తెలిపారు.



### వైసీపీ మండల అధ్యక్షునిగా తిరిగి గణేష్ బాబు నియామకం

**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పమిడిముక్కల మండలం అధ్యక్షునిగా యలమంచిలి గణేష్ బాబు రెండవసారి నియమితులయ్యారు. అలాగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతనంగా ప్రకటించిన కమిటీలలో పదవులు పొందిన పమిడిముక్కల మండలానికి చెందిన నాయకులకు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పామర్రు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ ఆశీస్సులతో పమిడిముక్కల పార్టీ అధ్యక్షులుగా రెండవసారి నియమితులైన యలమంచిలి గణేష్ బాబు, కృష్ణాజిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన వేల్పూరు మాజీ సర్పంచ్ తిరుమలశెట్టి బోసు బాబు, కృష్ణాజిల్లా శాఖ వాలంటరీ విభాగం అధ్యక్షులుగా నియమితులైన పోలిమెట్ల వంశీకృష్ణలకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. మండల జడ్పిటిసి సభ్యురాలు ఏనుగ వెంకటరమణ కుమారి, ఎంపీపీ కాసాని వేద సుప్రజ, వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, మాజీ ఎం పీపీ శౌంరి వెంకటేశ్వరరావు, కొడాలి రాంబాబు, సీనియర్ నాయకులు పాతూరి చంద్రపాల్, అబ్దుల్ అజీజ్, అక్కినేని సతీష్ తదితరులు నూతనంగా నియమితులైన వారికి శుభాకాంక్షలు తెలిపారు.

### కృష్ణాజిల్లా వైసీపీ మహిళ అధ్యక్షురాలిగా శీలం భారతి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలిగా నియమితులైన మచిలీపట్నం శీలం బాబ్జీ సతీమణి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ శీలం భారతి

### ముప్తి హాలీం ఈసాలే సవాబ్ నిమిత్తం
# భారీ ఇఫ్తార్ విందు



**నందిగామ, మార్చి 14, మేజర్ న్యూస్:** పట్టణంలోని జామ (పెద్ద)మస్జిద్‌లో ప్రముఖ మత గురువులు ముప్తి హాలీం ఈసాలే సవాబ్ నిమిత్తం భారీ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక మత గురువులు మాట్లాడుతూ ముప్తి హాలీం సూచనలు,సలహాలు, బోధనలు మనందరికీ ఆదర్శనమని, ఆయన బాటలో మనమందరం నడవాలని అన్నారు. రంజాన్ మాసం సమాజంలోని భక్తి,భావం, పవిత్రత, సేవా సంప్రదాయం, కట్టుబాట్లకు నిదర్శనం ఇదాయిత్ అంటే ముస్లిం సోదరులు తనతోపాటు పేదవారికి సహాయం చేయాలని ఇస్లాం చెప్పిన ప్రకారం మనందరం ఒకరికొకరు చేదోడు వాదోడులుగా ఉండాలన్నారు. శుక్రవారం సాయంత్రం మగ్రిబ్ నవాజ్ అనంతరం భారీ లంగర్(ఇఫ్తార్) ఏర్పాటుచేసి రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మత గురువులు సయ్యద్ సలిముద్దీన్ ఖలీఫా యే ముప్తి అబ్దుల్ హాలీమ్ సాహెబ్ రజ్వి, సాధిక్ రజా, ఎండి ఆరిఫ్ రజా, పెద్ద మస్జిద్ ముత్తవల్లి మహమ్మద్ ఖాజా మొహిద్దీన్,ముస్లిం మత పెద్దలు సీటీవో బాబు,అక్బర్,కరీముల్ల,ఇబ్రహీం ఖాన్, ఆలీ తదితరులు పాల్గొన్నారు.



# ప్రవక్త బోధనలు విశ్వమానవాళికి నిర్దేశం



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్ :** విశ్వ కారుణ్య మూర్తి మహామానవతా వాది మహామానవోపకరి అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహివ సల్లం వారి లంగర్ షరీఫ్ మహా దివ్య అన్న సంతర్పణ కార్యక్రమాన్ని శుక్రవారం శోభాయమానంగా జరుపుతున్నట్లు నిజాం బాబా తెలిపారు. ఏ ఏ బి ఎస్ టి ఏ దర్బార్ జంపని లో ఉపవాస దీక్షపరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ మాట్లాడుతూ ఈ మహా దివ్య కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక చక్రవర్తి స్ఫూర్తిప్రదాత గురుదేవులు పీర్ ఓ ముర్షిద్ హుజూర్ హజరత్ సూఫీ ఖ్వాజా ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బోగ్దాదీ బాబా చీమలపాడు వారి సంపూర్ణ ఆశీస్సులతో ఆస్థాన అతా ఏ బాగ్ ఏ సర్కార్ తాజుల్ ఔలియా దర్బార్ జంపని లో నిర్వహిస్తున్నట్లు సజ్జాదా అల్ ఖాద్రియ అతా ముహమ్మద్ నిజాముద్దీన్ నిజామి షా తాజ్ ఖాదరీ సోహార్వర్ది అతా నిజాం బాబాగా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. మానవుని హృదయాన్ని సంతోషపెట్టడం, ఆకలితో ఉన్నవారికి ఆహారం పెట్టడం, బాధపడేవారికి సహాయం చేయడం, దుఃఖిస్తున్నవారి దుఃఖాన్ని తగ్గించడం, గాయపడినవారి దుఃఖాన్ని తొలగించడం. అనే కర్మలు అత్యంత శ్రేష్టమైనవి అన్ని జగత్ ప్రవక్త వారు మార్గనిర్దేశం చేశారన్నారు. ఉత్తమ నడవడిక అంటే చిరునవ్వుతో ఇతరులని పలకరించడం, దానం చేయడం, ఎవ్వరిని ఇబ్బంది పెట్టకుండా ఉండడం అని దైవ ప్రవక్త వారు సూచనలు అన్నారు.

ఇతరులకు ఎక్కువగా ఉపయోగపడే వారే ఉత్తమ వ్యక్తులు అని జగత్ ప్రవక్త వారు పదే పదే ఉపదేశించారని మానవునిలో అత్యంత శ్రేష్ఠమైనది ఏది అని అడిగినపుడు, జగత్ ప్రవక్త వారు "స్నేహపూర్వక స్వభావం" అని సమాధానం ఇచ్చేవారన్నారు. తల్లిదండ్రుల సేవలో దాగున్న మహాత్మ్యాన్ని విశ్వమానవాళికి బోధిస్తూ తల్లి పాదాల క్రింద స్వర్గం ఉందని తండ్రి స్వర్గానికి ముఖద్వారం అన్న దైవ ప్రవక్త వారి బోధనలను మననం చేస్తూ దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లం వారి బోధనలు విశ్వ మానవాళికి మార్గనిర్దేశకం అని నొక్కి చెప్పారు. ఉపవాస దీక్షను ఆచరించే వారికి పన్నెండోవ రోజు పోషకమైన ఇఫ్తార్ విందు, కుల, మత, జాతి, వర్గ భేదం లేకుండా అందరికి లంగర్ షరీఫ్ – మహా దివ్య అన్న సంతర్పణ ఘనంగా నిర్వహిస్తున్నామని, రంజాన్ మాసం 30 రోజులు ఉపవాస దీక్ష లో ఉన్నవారితో పాటు కుల మత భేదం లేకుండా అందరికి అన్న సమారాధన ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

### గంగానమ్మకు ప్రత్యేక అభిషేకాలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం రేవతి సెంటర్ లో వేంచేసి ఉన్న శ్రీ గంగానమ్మ తల్లి దేవాలయంలో ఈరోజు పౌర్ణమి లక్ష్మీదేవి పుట్టినరోజు సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు పసుపు, కుంకుమ, గంధము, చెరుకు రసము, విభూది, పంచదార, ఆవు నెయ్యి, తేనే, వివిధ రకాల పండ్ల రసాలు, పన్నీరు మొదలగు ద్రవ్యాలతో అమ్మవారికి అభిషేకాలు తదుపరి వివిధ రకాల పువ్వుల దండలతో, నిమ్మకాయల దండలతో, అనేక ఆభరణాలు తోఅలంకరణలు నిర్వహించారు. కంఠంరాజు భాస్కర్ శర్మ వేదమంత్రాలు అర్చకత్వంలో కొర్రపాటి శ్రీనివాస్, భక్తురాలు విజయలక్ష్మి అమ్మవారికి తమదైన రీతిలో అలంకరించారు. ఆలయ ధర్మకర్త అయినాల లక్ష్మణరావు ఆధ్వర్యంలో మధ్యాహ్నం 12 గంటలకు అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు సహకారంతో హాజరై అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించి అన్న సమారాధనలో పాల్గొన్నారు.



### కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక వైఖరిని నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన



**గుడివాడ, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక వైఖరిని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం గుడివాడ ఆటో నగర ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్సీపి రెడ్డి మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని, ప్లాంటుకు సొంతగనులు కేటాయించాలని, కాంట్రాక్టు కార్మికుల తొలగింపును నిలిపివేయాలని కేంద్రం ప్రకటించిన 1500 కోట్ల రూపాయలను స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక నిరంకుశ వైఖరికి నిరసనగా సిఐటియు ఇచ్చినటువంటి రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఈ ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఈ ఆందోళనలో పట్టణ కార్యదర్శి టి.లక్ష్మణరావు ది కృష్ణ జిల్లా ఇండస్ట్రియల్ అండ్ ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ రిజిస్ట్రేషన్ నెంబర్ జి 1560 సిఐటియు అనుబంధం ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కుద్దుస్, నాయకులు కల్వకుంట నాగరాజు, ఎస్.కె మొహిద్దీన్ భాషా, మహదేవ ఆదినారాయణ, అన్నమనేటి వెంకటరమణ, ఐద్వా పట్టణ కార్యదర్శి పి రజిని, కృష్ణాజిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి రేపానికొండ, సాహితీ స్రవంతి పట్టణ నాయకులు ఎల్ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హోలీ వేడుకలు





**కంచికచర్ల మార్చి 14 మేజర్ న్యూస్ :** స్థానిక ఇందిరా కాలనీ సూర్య నాయక్ తండ వాసులు అందరూ సమైక్యతతో రంగులు చల్లుకొని ఆనంద ఉత్సాహాలతో, డిజే పాటల నృత్యాలతో, ఒకరికి ఒకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ శుక్రవారం హోలీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పంచాయతీ రాజ్ చీఫ్ భూక్య బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోలీ పండుగ ప్రజల అందరి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని, దేశ సమైక్యతకు హోలీ పండుగ ఒక నిదర్శనమని అన్నారు. కుల మతాల కు అతీతంగా దేశ వ్యాప్తంగా ప్రజలందరు జరుపుకునే పండుగ లలో హోలీ పండుగ ఒకటని ఆయన పేర్కొన్నారు. ద్వారకా నగరంలో హోలీ పండుగను మహా పెద్ద పండుగగా కొన్ని రోజులపాటు జరుపుకుంటారన్నారు. హోలీ పండుగ సందర్భంగా రసాయనాలు కలిసిన కలుషిత రంగులను ఉపయోగించవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం సూర్య నాయక్ తండా వాసులు పంచా యతీ రాజ్ చీఫ్ ఇంజనీర్ బాలు నాయక్ ను శాలువాలతో పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సూర్య నాయక్ తండా, ఉపాధ్యాయులు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, వ్యాపారస్తులు,సూర్య నాయక్ తండా వాసులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మల్లాది శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ టీవీ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మంటాడ శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు





**పమిడిముక్కల మార్చి 14 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండలం మంటాడ గ్రామంలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. శుక్రవారం ఉద యం నిత్య పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం పూర్ణాహుతిని జరి పారు. ఈనెల 10వ తేదీ నుండి జరుగుతున్న ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా చేస్తున్న నిత్య హోమం కార్యక్రమానికి పూర్ణాహుతి చేసి ముగింపు పలికారు. అనంతరం వసంతోత్సవం, చక్రస్నానం కార్యక్రమాలు నిర్వహించారు. ఆల య అర్చకులు కె.టి.కె.వి రామానుజాచార్యులు ఈ బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించగా జి.టి.రంగమన్నార్ స్వామి, పి.గౌతమ్ కుమారా చార్యులు, రాజగోపాలచార్యులు ఆయనకు సహకారం అందించారు. ఈ సం దర్భంగా మధ్యాహ్నం భక్తులకు అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించా రు. సాయంత్రం స్వామివారికి పుష్పయాగోత్సవం, ద్వాదశ ప్రదక్షిణలు, పవ ళింపు సేవా కార్యక్రమాలను జరిపారు.

ఈ సందర్భంగా ధ్వజ అవరోహణ చేయడంతో ఈ బ్రహ్మో త్సవాలు ముగిశాయి. ఆలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు అగస్త్యరాజు రామమోహనరావు, కార్య నిర్వహణ అధికారి ఆర్. మాధవీలత ల పర్యవేక్షణ లో జరిగిన ఈ బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# క్రీస్తు సువార్త సభలలో ఎమ్మెల్యే కుమార్ రాజా

**పమిడిముక్కల మార్చి 14 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండలం తాడంకి గ్రామంలో జరిగిన క్రీస్తు సువార్త సభలలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు భోధనలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని కోరారు. శాంతికి ప్రతిరూపమైన క్రీస్తు మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచించారు. దేవునియందు ప్రేమ, కృప కలిగిన వారు ఆయన విశ్వాసానికి పాత్రులై ఉంటారని పేర్కొన్నారు. దేవుని యందు నమ్మకముంచిన వారికి ప్రభువు ఎల్లప్పుడూ మంచి చేస్తాడని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. గత ఐదు రోజులుగా జరుగుతున్న ఈ క్రీస్తు సువార్త సభలలో చివరి రోజున ముగింపు వేడుకలలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. దైవ సేవకులు బోధించిన అంశాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో ఉంచుకోవాలన్నారు. గాస్పెల్ రక్షణ మందిరం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ



సువార్త సభల్లో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు జక్కా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కుమార్ రాజాను ఘనంగా సత్కరించారు.

## వైసీపీ జిల్లా యాక్టివిటీ కార్యదర్శిగా రాము



**మొవ్వ ( మార్చి 14) మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యాక్టివిటీ కార్యదర్శిగా మొవ్వ గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీ నర్, సీనియర్ నాయకులు దేవభక్తుని రాము (మొవ్వ) నీ ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నియ మించారు. ఈ మేరకు రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయి ఘోర పరాజయం పాలైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్తేజాన్ని నూతన ఉత్తేజాన్ని నెలకొల్పేందుకు క్షేత్రస్థాయిలో పార్టీని పటిష్ట పరిచేందుకు జిల్లా, మండల, గ్రామ కమిటీలు పార్టీ వేసి పార్టీకి పూర్వవైభవం తెచ్చే పనిలో పార్టీ అధిష్టానం దృష్టి పెట్టింది. అందులో భాగం గానే ఇలా కృష్ణాజిల్లా పార్టీ కార్యవర్గాన్ని పూర్తిస్థాయిలో నియమించింది. ఈ సందర్భంగా నూతనంగా నియమింపబడిన జిల్లా పార్టీ కార్యవర్గంలో స్థానం సంపాదించిన దేవ భక్తుని రాము మాట్లాడుతూ మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పేదల మనసులోంచి ఆవిర్భవించిన పార్టీ అని క్షేత్రస్థాయిలో ప్రతిష్టతకు కృషి చేస్తానని రాము తెలిపారు. నాపై నమ్మకముంచి జిల్లాస్థాయి పార్టీ బాధ్యతలు అప్పగించిన పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు పేర్ని నాని, నియోజకవర్గ పామర్రు నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## మార్చి 20న శ్రీకొండలమ్మ హుండీ లెక్కింపు

గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ : కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో భక్తులు హుండీలలో సమర్పించిన కానుకలు మార్చి 20 తేదీ గురువారం ఉదయం 9 గంటల నుండి డిపార్టుమెంటు అధికారుల సమక్షములో ఆలయ మండపములో తెరచి లెక్కింపు జరుపబడునని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండల రావు ఒక ప్రకటనలో తెలియజేసినారు.

## వైసీపీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సునీల్



**మొవ్వ (మార్చి 14) మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా అయ్యంకి గ్రామ సర్పంచ్ నాగనబోయిన సునీల్ కుమార్ (కారకంపాడు) నియమితులయ్యారు. ఈ మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షు లు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి సీనియర్ కార్యకర్తగా సీనియర్ కార్యకర్తగా ఏం చేస్తున్నానని పనిచేస్తున్నానని నాపై నమ్మకం ఉంచి జిల్లా పార్టీ కార్యవర్గంలో కల్పించిన పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు పేర్ని నాని, పామర్రు నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిష్టపరిచేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని సునీల్ కుమార్ అన్నారు.

## అహింసా శాఖాహార ర్యాలీ



**నందిగామ, మార్చి 14, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కాకులయ్య వీధిలో పిరమిడ్ మందిరం రెండో వార్షికోత్సవాని ఘనంగా నిర్వహించారు, నందిగా మ మండలం పిరమిడ్ స్పిర్చువల్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం నందిగామ పట్టణంలో అహింస పరమ ధర్మ, శాఖాహారం అమృతహారం అవగాహన ర్యాలీ నిర్వహించారు, ఆరోగ్యమే మహాభాగ్యం అని పిరమిడ్ వ్యవస్థాపకుడు పత్రీజ సందేశమైన ఆరోగ్యమే ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస చేయటం వల్ల పరిపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చునని అవగాహన ర్యాలీలో తెలిపారు.. ఈ కార్యక్రమంలో పిరమిడ్ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు ప్లాస్టిక్ వాడకంపై అవగాహన సదస్సు



**నందిగామ, మార్చి 14, మేజర్ న్యూస్:** ప్రభుత్వం వారి ఉత్తర్వులు జి.ఓ.ఆర్.టి. నెం 24, పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ, ఆంధ్రప్రదేశ్ ననుసరించి ప్రతి మాసము లోని మూడవ శనివారం అన్ని ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలకు వారి యొక్క ఇంటిని, పట్టణంను పరిశుభ్రంగా ఉంచుకొ నుటకు చర్యలు తీసుకొనుటకు, అవగా హన కల్పించు నిమిత్తము "స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ " గా నిర్వహించవలసినదిగా ఆదేశములు జారీ చేసియున్నారు. ఇందులో భాగంగా నందిగామ పట్టణములోని వర్తక వ్యాపారులతో శనివా రం బాబు జగజీవన్ రామ్ భవనములో 120 మైక్రాన్స్ గల ప్లాస్టిక్ వాడకం మాత్రమే చేయవలసినదిగాను 120 మైక్రాన్స్ కన్నా తక్కువ ప్లాస్టిక్ వాడకం జరుగకుండా ఉండు నిమిత్తము పట్టణ పరిధిలో నిర్వహించు హోటేల్ యజ మానులు, టిఫిన్ సెంటర్లు, కర్రీ పాయింట్లు, టీ స్టాల్స్ పలు వ్యాపారాలు నిర్వహించు వ్యాపారస్తులతో ప్లాస్టిక్ ను ఒకసారి మాత్రమే వినియోగించు అను అంశం పై అవగాహనా సదస్సు నిర్వహించుట జరుగుచున్నది.. సదరు అవగాహనా సదస్సుకు పట్టణములోని వర్తక వ్యాపారస్తులు అందరూ తప్పక హాజరు కావలసినదిగా కోరారు.

## మండల పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులుగా మంద స్వామి దాసు ఎన్నిక



**వీరులపాడు, మార్చి 14, మేజర్ న్యూస్ :** మండల పాస్టర్స్ ఫెలోషిప్ పెద్దాపురం గ్రామములో నంద్రు శామ్యూల్ చర్చిలో మండల నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. దైవజనులు మంద స్వామి దాసు అధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సెక్రెటరీగా పత్తిపాటి ఆశ్వీర్వాదం,ట్రజరర్ ఏసుదాసు ఎన్నుకోవడం జరిగింది దైవజనులు భాగ్య రావు దైవ సందేశ్ అందించి సేవకులను బలపరిచారు.అనంతరం దేశ క్షేమము రాష్ట్ర క్షేమము కొరకు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.పాస్టర్లు అందరూ కూడా ఐకమత్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.పాస్టర్స్ అందరికీ గౌరవ వేతనం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అడ్వైజర్ కమిటీలు హిజ్కియా రాజు అబ్ర హం భాగ్య రావు, సురేష్ బాబులను ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్ సామ్యే లు, జయరాజు జాయింట్ సెక్రెటరీ,ఇజ్రాయిల్,కిషోర్ జాయింట్ ట్రజరర్, సుబ్బారావు, చంటి,రాజేంద్ర నియమించబడ్డారు. ఈ కార్యక్రమములో అనిల్ కుమార్,బి.యస్ పౌలు,సీయోను కుమార్, సంసోను తదితర మండల సేవకుల పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ



**ఎ.కొండూరు, మేజర్ న్యూస్ :** విజయవాడకు చెందిన ఖాజీ ప్రతి ఏడాది పవిత్ర రంజాన్ మాసంలో నిరుపేద ముస్లిం సోదరులకు, మహిళలకు రంజాన్ తోఫా అందజేస్తుంటారు. ఈ ఏడాది కూడా రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని కొండపల్లి ఖాజీ మసీదులో ముస్లిం సోదరులకు నిరుపేద ముస్లిం మహిళలకు శుక్రవారం రంజాన్ తోఫా సయ్యద్ హబీబుల్లా హుస్సేనీ ఖాజీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. నిరుపేద ముస్లిం మహిళలు సుమారు 500 వందల మందికి పండుగకు కావలసిన నిత్యావసర సరు కులు జకాత్ రూపేణా ఆప్యాయత, అనురాగాలతో పంపిణీ చేస్తూ దాతృ త్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగ సయ్యద్ హబీబుల్లా హుసేని మాట్లాడుతూ రంజాన్ మాసంలో ధనిక, బీద తేడా లేకుండా అందరూ సంతోషంగా పండుగ జరుపుకోవాలనే ఉద్దేశంతో తనకు ఉన్నదాంట్లో, తనకు తోచిన విధంగా ఆర్థిక సహాయం అందిస్తూ పేదల జీవితాల్లో వెలుగు నింపుతున్నట్లు తెలిపారు. మానవసేవయే మాధవ సేవ అని, ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్నారు. రంజాన్ మాసంలో ఒక్క రూపాయి దానం చేస్తే వెయ్యి రూపాయలు దానం చేసినంత పుణ్య ఫలాలు లభిస్తాయన్నారు. ధనికులు పేదలకు సహాయం చేసే ఉదార గుణా న్ని అలవర్చుకొని పుణ్య ఫలాలను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అ దిబుల్లా పలువురు పాల్గొన్నారు.

### 9 మంది ప్రభుత్వ డాక్టర్లకు

# డిసిహెచ్ఎస్‌లుగా పదోన్నతి

### అర్హులైన 85 మంది వైద్యులలో 50 మంది పదోన్నతికి నిరాకరణ

### ఆందోళన వ్యక్తం చేసిన వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

### పరిస్థితిని చక్కదిద్దే చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులకు మంత్రి ఆదేశం

**విజయవాడ, మేజర్ న్యూస్ :** జిల్లా స్థాయిలో ఏర్పడిన జిల్లా ఆరోగ్యసేవల సమన్వయకర్తల పోస్టులకు శుక్రవారం చేపట్టిన భర్తీ ప్రక్రియలో తొమ్మిది మంది ప్రభుత్వ డాక్టర్లు పదోన్నతి పొందారు. ప్రస్తుతం 6 డిసిహెచ్ఎస్ పోస్టులు ఖాళీగా ఉండగా, త్వరలో మరో 2 ఖాళీలు ఏర్పడనున్నాయి. వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ 9 మందికి డిసిహెచ్ లుగా పదోన్నతులను శుక్రవారం ఆమోదించారు. జిల్లా స్థాయిలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు(సిహెచ్‌సిలు), జిల్లా, ఏరియా ఆసుపత్రుల పనితీరును జిల్లా ఆరోగ్యసేవల సమన్వయకర్తలు పర్యవేక్షిస్తారు. సెకండరీ హెల్త్ డైరెక్టర్ కింద పనిచేసే సిహెచ్‌సి, జిల్లా, ఏరియా ఆసుపత్రులు మొత్తం 224 ఉన్నాయి. సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ హోదాలో మూడేళ్ల పాటు సేవలందించి, పదవీ విరమణకు ముందు రెండేళ్ల సర్వీస్ మిగిలి ఉన్న వైద్యులు డిసిహెచ్‌యస్‌గా పదోన్నతికి అర్హులవుతారు. ప్రస్తుతం శ్రీకాకుళం, విజయనగరం, తూర్పు గోదావరి, కృష్ణ, గుంటూరు, ప్రకాశం జిల్లాల డిసిహెచ్‌యస్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో త్వరలో ఖాళీలేర్పడతాయి. పదోన్నతికి సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించిన వైద్య, ఆరోగ్య మంత్రి సత్య కుమార్ యాదవ్, పదోన్నతికి అర్హులైన 85 మంది అభ్యర్థులలో 50 మంది డిసిహెచ్‌యస్‌గా పదోన్నతికి నిరాకరించినట్లు గమనించారు. అర్హత కలిగిన వైద్యులలో 59 % మంది పదోన్నతికి ఇష్టపడకపోవడం పట్ల ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల చేపట్టిన పదోన్నతుల ప్రక్రియలో 33% మంది అర్హత కలిగిన వైద్యులు ప్రొఫెసర్లుగా పదోన్నతికి నిరాకరించిన నేపథ్యంలో తాజాగా డిసిహెచ్‌యస్‌గా పదోన్నతికి నిరాకరించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. సెకండరీ టెర్షియరీ హెల్త్‌కేర్ లో పనిచేసే ప్రభుత్వ వైద్యులు పదోన్నతులను తిరస్కరించడానికి గల కారణాలు సాధ్యమయ్యే పరిష్కార చర్యలను క్షుణ్ణంగా సమీక్షించాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులందచేసిన సమాచారం ప్రకారం, చాలా మంది ప్రభుత్వ వైద్యులు తమకు నచ్చిన ప్రదేశాలలో మాత్రమే పనిచేయడానికి ఆసక్తి చూపుతున్నారని తెలుస్తోంది. తమకు నచ్చిన ప్రదేశాలలో పోస్టింగ్స్ రాకపోవటంతో పదోన్నతికి ఇష్టపడని పరిస్థితికి దారితీస్తోంది. ఫలితంగా పదోన్నతికి అర్హులైన వైద్యులు తమకు నచ్చిన ప్రదేశంలో పోస్టింగ్ పొందే వరకు అదే విధంగా తిరస్కరిస్తున్నారని ఉన్నతాధికారులు మంత్రికి సమర్పించిన నివేదికలో తెలియచేశారు. ఈ పరిస్థితిని నిశితంగా పరిశీలించి అవసరమైన పరిష్కార చర్యలు చేపట్టాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు.

### అద్దంకి నాంచారమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే కుటుంబం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కోడూరు మండలం విశ్వనాధపల్లిలో వెలసిన శ్రీ అద్దంకి నాంచారమ్మ తల్లి అమ్మవారి ఆలయ వార్షిక జాతర మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. నియోజకవర్గ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సతీమణి మండలి విజయలక్ష్మి, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ సతీమణి మండలి సాయి సుప్రియ శ్రీ అద్దంకి నాంచారమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకుని అద్దంకి నాంచారమ్మ ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారీ అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు.

పెదప్రోలులో.. అనంతరం మోపిదేవి మండలం పెదప్రోలులో కొలువై ఉన్న శ్రీ అద్దంకి నాంచారమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. తల్లి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు.

# కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శీతల పానీయాలు పంపిణీ





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శుక్రవారం,మచిలీపట్నంలోని రాజుపేట రామకృష్ణ పబ్లిక్ స్కూల్ ఎదురుగా ఉన్న మసీదులో ఫుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ ఉపవాస దీక్ష విరమించిన ప్రతి ఒక్కరికి శీతల పానీయాలు అందించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, సౌండ్ పార్టీ అధ్యక్షుడు ఇలియాస్ పాషా, మాజీ ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ అజీమ్, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఫైరోజ్, బాజాని, ఆసిఫ్ అలీ, జిలాని, భాష, రఘు,చంటి తదితరులు పాల్గొన్నారు.

## 16జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

### రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** శుక్రవారం తెల్లవారుజాము ఘంటసాల మండలం, జీలగలగండి216జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం జరిగింది. లారీని ,బొలెరో వాహనం ఢీ కొట్టిన ప్రమాదంలో ఇరువురు వ్యక్తులు అక్కడే మృతి చెందారు. సామర్లకోట గ్రామానికి చెందిన కోట వరప్రసాద్, చీపురుపల్లి శివకృష్ణలు బొలెరో వాహనంలో చేప పిల్లల లోడ్ తీసుకుని చల్లపల్లి వైపు నుంచి బందరు వెళ్తున్నారు. అస్సాం నుంచి సరుగు బాదుల లోడు లారీ చీరాల వెళుతున్న క్రమంలో బొలెరో వాహనం జీలగలగండి వద్ద లారీని బలంగా ఢీకొని కిందకు వెళ్లిపోయింది.బొలెరో వాహనం ముందు భాగం పూర్తిగా ధ్వంసం కావడంతో అందులో ఉన్న సూపర్వైజర్, డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న ఘంటసాల ఎస్సై ప్రతాపరెడ్డి సంఘటన ప్రాంతాన్ని పరిశీలించి,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కూచిపూడి. మొవ్వ మండల పరిధిలోని కూచిపూడి సెంటర్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం మొవ్వ మండల అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో జడ్పిటిసి కోఆప్షన్ సభ్యులు వేమూరి పరిశుద్ధ రాజు మజ్జిగ పంపిణీ ప్రారంభించారు. ఈ మజ్జిగ పంపిణీలో కులం మత, . ఈ కార్యక్రమంలో మొవ్వ సర్పంచ్ తూము పూర్ణచంద్రారావు, ప్రముఖులు కొండవీటి అమర బాలేశ్వర రావు, చిగురుపాటి ఏడుకొండలు, తూము అంబేద్కర్, రాజులపాటి రాఘవరావు, పులి వినోద్ బాబు, వీరబత్తిన రవిబాబు, సాలి సుకుమార్, అంబేద్కర్ యూత్ సభ్యులు పాగోలు రమేష్ బాబు, కూరపాటి బాలకృష్ణ, బండి సహదేవుడు, కైలా రామారావు, వరిగంజి నాగేంద్రం, డెక్కా వీరనాగులు, మేరుగు శ్రీనివాస్, అన్నవరపు రవి, చిగురుపల్లి సుబ్రహ్మణ్యం, మద్దాల జయరాజు, నాడా విక్టర్ పాల్, తదితరులు పాల్గొన్నారు.

### శ్రీకృష్ణస్వామివారి కల్యాణ మహోత్సవంలో తన్నీరు




**జగ్గయ్యపేట మేజర్ న్యూస్ :** జగ్గయ్యపేట మండలం రామచంద్రుని పేట గ్రామం గ్రామంలో స్వయంభు శ్రీ రాధారుక్మిణి సత్యభామ సహిత శ్రీ కృష్ణస్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామకృష్ణ, రాయల నరసింహారావు, హనుమంతరావు, మోరే దుర్గాప్రసాద్, గడ్డం రామకృష్ణ, పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పట్టణ యువజన ప్రధాన కార్యదర్శి గొట్టిపాళ్ళ సురేష్, పాల్గొన్నారు.



# ఘనంగా జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు






**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా కోర్టు సెంటర్ లో శుక్రవారం ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో 12వ వార్షిక చలివేంద్రాన్ని యువ నాయకులు మండల వెంకట్రామ్ శుక్రవారం ప్రారంభించారు.

అనంతరం ఏడవ వార్డులో కోర్టు పక్కన ఉన్న జనసేన దిమ్మ వద్ద పార్టీ పతా కాన్ని ఆవిష్కరించి మాట్లాడారు... 11 సంవత్సరాల పాటు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మహోన్నత ఆశయ సాధన కోసం నిజాయితీ నీడలో నాయకులు అడుగుజాడలలో నడిచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుపరిపాలనలో నిలువుటద్దముగామలిచిన నేతలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షుడు మత్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి వచ్చిన మొట్టమొదటి ఆవిర్భావ సభ పిఠాపురంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో నిర్వహిస్తున్న జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయవలసిన బాధ్యత ప్రతి జనసైనిపై ఉందని పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని మరింత బలపరిచి సుపరిపాలనకు నాంది పలకడం జరుగుతుందన్నారు.

ఈ సందర్భంగా ఆవిర్భావ దినోత్సవ కేకు కట్ చేస శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ పార్టీ అధ్యక్షులు రాజనాల వీరబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జనసేన, టిడిపి మండల మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, యాసం చిట్టిబాబు, ఎంపీటీసీలు బొప్పన భాను, కటికల వసంత్, పంచాయతీ వార్డు సభ్యురాలు ఎం శ్రీలక్ష్మి వీర మహిళలు కూటమి నేతలు పెద్ద ఎత్తున పాల్గొని ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# వర్గీకరణ అమలు జిల్లా ప్రాతిపదికన వద్దు

## మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్



**గుంటూరు మేజర్ న్యూస్:**

వర్గీకరణ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లా ప్రాతిపదికన ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని అలా చేస్తే అది ఆర్టికల్ 371డి కి విరుద్ద మవుతుందని మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ అబజిప్రాయం వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం అరండల్ డల్ పేట లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ జిల్లా యూనిట్ గా వర్గీకరణ అమలు చేస్తే న్యాయ సమస్యలు వస్తాయని తద్వారా మాదిగల పోరాటం వృధా అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టి సారించి మాదిగలకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమయంలో రాష్ట్ర ప్రభుత్వం మరోసారి న్యాయ నిపుణుల సలహా తీసుకొని సరైన దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో వర్గీకరణమాలు అయితే దేశంలోని వర్గీకరణ అమలు చేసిన తొలి వ్యక్తిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే ఆ క్రెడిట్ దక్కుతుందని తెలిపారు. తెలంగాణలో ఎలా అయితే ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం వర్గీకరణ అమలు చేస్తున్నారో అలాగే ఏపిలో కూడా అమలు చేయాలని కోరారు. మంత్రి వర్గ ఉపసంఘం ఈ అంశంపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.వైసిపి వర్గీకరణపై గోడ మీద పిల్లిలా ఉందని విమర్శించారు. వైసీపీకి ఏమాత్రం రాజకీయ పార్టీ లక్షణాలున్నా తక్షణం వర్గీకరణ పై తన వైఖరిని స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. దళిత సంక్షేమాన్ని వైసిపి గాలి కొదిలేసిందని దుయ్యబట్టారు. నా గురించి మాట్లాడే స్థాయి వైసిపి నేత కనకారావు మాదిగకు లేద న్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో వైసిపి పార్టీ వైఖరి చెప్పే దమ్ము కనకారావు మాదిగకు ఉందా అని ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంలోనే నేను అన్ని పదవులు నిర్వహించానని తెలిపారు. వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి నన్ను మోసం చేశాడు. నాలాగా మిమ్మల్ని కూడా ఆంధ్ర శశికళ, సకల శాఖ మంత్రి మోసం చేస్తాడని హేచ్చరించాడు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఎస్సీమోర్చా నాయకులు దర్శనపు శ్రీనివాస్, జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు పాలకాయల వెంకట్, మాదిగ నాయకులు బెజవాడ ప్రభాకర్, వినుకొండ నవీన్ పాల్గొన్నారు.

# మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దివ్యరథోత్సవంలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్



మంగళగిరి మేజర్ న్యూస్: వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం నాడు నిర్వహించిన మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దివ్య రథోత్స వంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. జై నారసింహ, గోవింద నామస్మరణల మధ్య రథాన్ని లాగారు. స్వామివారి దివ్యరథోత్సవాన్ని వీక్షించేందుకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు. పురవీధులు భక్త జనప్రవా హంతో కిక్కిరిసి పోయాయి. రథాన్ని లాగేందుకు అందరూ పోటీపడ్డారు. అర్చకులు స్వామివారికి హారతి ఇచ్చి దివ్య రథోత్సవాన్ని ప్రారంభించారు. అంతకుముందు స్వామివారి రథోత్సవంలో పాల్గొనేందుకు దేవాలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్‌కు ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.





# నేడు వెల్దుర్తిలో ఎమ్మెల్యే ప్రజాదర్బార్..



**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్:**

నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా శనివారం ఉదయం వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వ హిస్తున్నట్లు శుక్రవారం టిడిపి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమంలో ప్రజా సమస్యలను వినతుల రూపంలో నేరుగా శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి స్వీకరించి, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారిస్తారు. కావున ఈ కార్యక్రమాన్ని నియోజక వర్గ ప్రజలు సద్విని యోగపర్చుకోవాలని కోరారు. ప్రజలు సమర్పించే అర్జీలో ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తప్పనిసరిగా రాసి అందజేయాలని సూచించారు.

# పెదకాకాని బాజీ బాబా సన్నిధిలో మౌలిక వసతులు మృగ్యం

## అవస్థలు పడుతున్న భక్తులు

## పేరు గొప్ప ఊరు దిబ్బ చందంగా పాలన

పెదకాకాని మేజర్ న్యూస్ :- ముస్లింలకు అత్యంత ప్రసిద్ధ స్థలాలలో ఒకటైన పెదకాకాని హాజరత్ సయ్యద్ షహీద్ ఆవులియా బాబా వారికి 537 సంవత్సరాల ఘన చరిత్ర ఉంది. గతంలో ఈ దర్గా ముత వల్లీల ఆధీనంలో ఉండి అభివృద్ధికి నోచుకోక వెనకబడి ఉండేది. గత 15 సంవత్సరాల క్రితం రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ అధీనంలోకి వచ్చింది. దర్గాకు వచ్చే భక్తులు తమ కష్టాలను బాబా వారికి విన్నవించుకోవడానికి ఎంతో దూరం నుండి ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి దర్గాకు వచ్చే భక్తులను సౌకర్యాల లేమి వెక్కిరిస్తుంది. కనీస అవసరాలైన త్రాగునీరు, స్థానపు గదులు, మరుగు దొడ్లు, విశ్రాంతి గదులు లేవని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్నానం చేయాలన్న, బట్టల మార్చుకోవాలన్నా ఇప్పటికీ దర్గా వద్ద ఉన్న బావినే ఆశ్రయించాల్సి వస్తుంది. ఒకటే బావి కావడంతో ఈ ప్రాంతమంతా అపరిశుభ్ర వాతావరణం నెలకొని ఉంటుంది. మరుగుదొడ్లు కూడా సరిగ్గా లేక ఒక్కొక్కసారి బహిరంగ ప్రదేశాలలో చేయాల్సి వస్తుందని భక్తులు వాపోతున్నారు. మహిళల పరిస్థితి అయితే మరీ ధమనీయంగా ఉంటుంది. దీంతో దర్గాకు వచ్చే భక్తుల పట్ల మరి ముఖ్యంగా మహిళలను కొందరు ఆకతాయిలు అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేలాది మంది భక్తులు వచ్చే ఈ

**ముస్లిం సోదరుల ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో పెదకాకాని బాజీ బాబా దర్గా ఒకటి. ఇక్కడకు రాష్టంలోని మూలల నుంచి కులాలకు అతీతంగా భక్తులు వస్తుంటారు. వక్ఫ్‌బోర్డ్ ఆధ్వర్యంలో నడిచే ఈ దర్గాలో కనీస మౌలిక వసతులు లేవంటే అతిశయోక్తి కాదు. రోజురోజుకు ఇక్కడకు వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతున్న కనీసం పారిశుద్ధాన్ని పట్టించుకున్న పాపాన పోలేదు.కనీస వసతులు లేక తీవ్ర అవస్థలు ఎదుర్కోవాల్సి వస్తుంది**

దర్గా ఆదాయం బాగానే ఉంటుంది. లక్షలాది రూపాయల ఆదాయం కలిగిన ఈ దర్గాలో మౌలిక వసతులును కల్పించాల్సిన వక్ఫ్‌బోర్డు అధికారులు ఈ పవిత్ర పుణ్యక్షేత్రాన్ని కేవలం రాబడి యంత్రాంలానే చూస్తున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. హుండీ లెక్కింపు కూడా అంతంత మాత్రమే జరుగుతుందని భక్తులు పెదవిరుస్తున్నారు. వచ్చే ఆదాయాన్ని బట్టి కనీసం పారిశుధ్య పనులు కూడా సక్రమంగా నిర్వహించడం లేదని, ఎండ,వాన కాలాలలో భక్తులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విధంగా అనే కొనసాగితే రాబోయే కాలంలో దర్గా తన ప్రాముఖ్యతను కోల్పోయి భక్తుల విశ్వాసాన్ని కోల్పోయే ప్రమాదం లేకపోలేదని, ఇకనైనా ఉన్నతాధికారులు బాజీ బాబా దర్గా పై దృష్టి సారించాలని భక్తులు కోరుతున్నారు.







### నందిగామ పార్టీ కార్యాలయంలో...

# ఘనంగా జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నందిగామ, మార్చి 14, మేజర్ న్యూస్ :** సామాన్య ప్రజలకు బలమైన అండగా ఉద్భవించిన జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకను స్థానిక నందిగామ పాత బస్టాండ్ లో గల జనసేన పార్టీ కార్యాలయంలో జన సైనికులు వీర మహిళలు జెండాను ఎగరవేసి జయధ్వనించారు. పార్టీ కార్యాలయంలో కేక్ ను కట్ చేసి కార్యకర్తలకు అందించారు.ఎన్నో హేళనలు అవమానాలు కష్టాలు అన్ని దాటుకొని జనసేన పార్టీ 12 ఆవిర్భావ దినోత్సవాన్ని చాలా ఘనంగా పిఠాపురం పట్టణంలో ఏర్పాటు చేయడం పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ అన్ని తానై నిలిచి పార్టీని విజయబావుటా వైపు నడిపించి ఇటు రాష్ట్రంలో గాని అటు కేంద్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడడానికి అత్యంత కీలకపాత్ర పోషించారని ఆ పార్టీ నాయకుడు పూజారి రాజేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ పట్టణ 20వ వార్డు కౌన్సిలర్ తాటి వెంకటకృష్ణ కామిశెట్టి వెంకటేశ్వరరావు పోలిశెట్టి వరుణ్, నిమ్మల రాజశేఖర్,షేక్ అజారుద్దీన్, రామ్ రెడ్డి వీరబాబు, పాములపాటి సురేష్ వీర మహిళలు శ్రీ లక్ష్మీ యాదవ్ ఆవుల పార్వతి, తాటి ఫణీంద్ర సింగంశెట్టి శ్రీనివాస్ జాబిశెట్టి సతీష్, మధుసూదన్ రావు, కోటేశ్వరరావు, వెంకటేష్, రఫీ, రవి, నరేంద్ర, సిరివెళ్ల వెంకటకృష్ణ, పలువురు జన సైనికులు హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. అనంతరం పిఠాపురంలో జరగబోతున్న ఆవిర్భావ సభకు తరలి వెళ్లారు.

## మచిలీపట్నం నుండి పిఠాపురంనకు భారీగా తరలి వెళ్లిన జన శ్రేణులు




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జన సేన పార్టీ మచిలీపట్నం కార్యాలయంలో జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని జనసేన పార్టీ శ్రేణులు పార్టీ జెండా ను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. అనంతరం బస్సులు, కార్లు, బైక్‌లతో పట్టణ పరిధిలో ర్యాలీ నిర్వ హించి పిఠాపురం బయలుదేరారు. మచిలీపట్నం నియోజకవర్గ పరిధిలోని 34 పంచాయతీలు 50 డివిజన్ల నుండి జనసేన పార్టీ శ్రేణులు వీర మహిళలు జనసైనికులు కార్యాలయం చేరుకొని ర్యాలీగా పిఠాపురం ఆవిర్భావ సభకు తరలి వెళ్లారని నాయకులు తెలిపారు. కుంభమేళాను తలపించే విధంగా జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభ జరుగుతుందని వక్తలు తెలిపారు.

పిఠాపురం జనసేన పార్టీ ఆవిర్భావ సభలో జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రసంగం కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న జనసేన పార్టీ అభిమానులు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పినిశెట్టి నాగ ఛాయాదేవి, ఎరువహేమశ్రీ, గడ్డంరాజు, గళ్ళా తిమోతి,వంపుగడల చౌదరి, కొట్టేవెంకట్రావు, మాదివాడరాము, మహమ్మద్ సమీర్, శాయన శివ, వడ్డీ చిరంజీవి, మంత్రి, పృధ్వీ, ఈవన మణిబాబు, జన్నునాగరాజు, త్రిపురారి తరుణ్, పినిశెట్టి వేణు,పెద శింగుచిరంజీవి, మహమ్మద్ బాషి,కొండా మేస్త్రి, తిరుమల శెట్టిరాజు, ఉడుముల బుజ్జి, ఏరువ శ్రీనివాస్, పోతురాజు, పాలనాగు, పిచ్చేశ్వరరావు వేముల వెంకటేశ్వరరావు, తోట రాజేష్, చలమల శెట్టిరమేష్, తోటభాస్కర్, కాళీ, చలమల శెట్టి శ్రీనివాస్, నరహరశెట్టి రామ్ జ్యోతి, గణేశన్ రామారావు, బాలశ్రీనివాస్, ఏసు, తాడేపల్లి కిరణ్, జొన్నల సూర్య, దివిమహేష్, బోట్ల నాగబాబు, పీతల నాగేశ్వరావు, కొక్కులక్ష్మణ, మురళి, సత్యనారాయణ, వాకాలరావు, దేవిరెడ్డిసతీష్, నాగరాజు యశ్వంత్, నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



## భారీ సంఖ్యలో పిఠాపురం తరలి వెళ్ళిన జనసేన నాయకులు, కార్యకర్తలు

**పామర్రు మార్చి 14 మేజర్ న్యూస్ :** పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ గ్రామంలో జరిగే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభకు పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. నియోజకవర్గం కేంద్రమైన పామర్రులోని పార్టీ కార్యాలయం నుండి ఒక బస్సు, 20 కార్లలో నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరారు. ముందుగా నియోజకవర్గ ఇన్చార్జి నరేష్ జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. పామర్రు నియోజకవర్గ పరిధిలోని పామర్రు, పమిడిముక్కల, తోట్లవల్లూరు, మొవ్వ, పెదపారుపూడి మండలాలకు చెందిన ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, జనసైనికులు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి ఉత్సాహంగా తరలివెళ్లారు.

# ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కంచికచర్ల మార్చి 14 మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కంచికచర్లలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ ఎక్కడ అన్యాయం జరిగినా, ఎవరు బాధపడినా, వారి కోసం నిలబడి పోరాడే నాయకుడిగా పవన్ కళ్యాణ్ ఎదిగారన్నారు. 2019 ఎన్నికల్లో కేవలం ఒక్క సీటుతో సరిపెట్టుకున్నా, దాన్ని ఓటమిగా భావించకుండా పార్టీ బలోపేతానికి కృషి చేశారని పేర్కొన్నారు.జనసేన పార్టీ 12 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా కంచికచర్ల పట్టణంలోని నెహ్రూ సెంటర్ వద్ద జాతీయ రహదారి ప్రక్కనగల జనసేన పార్టీ జెండా దిమ్మ వద్ద ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు. జనసైనికులు. పిఠాపురంలో జరుగుతున్న ఆవిర్భావ సభకు నందిగామ ప్రాంతం నుండి జనసైనికులు భారీగా తరలి వెళ్లారని అన్నారు. జనసేన అధినేతగా పవన్ కళ్యా ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని, కేవలం అధికారాన్ని ఆశించకుండా ప్రజల కోసం నిస్వార్థంగా పోరాడారు.ఈ 12 ఏళ్లలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొన్న జనసేన పార్టీ, భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషించేందుకు సిద్ధమవుతుందన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వం, నాదెండ్ల మనోహర్ సహకారం, కార్యకర్తల అంకితభావం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త మార్పును తీసుకురానున్నాయి. సినీ కెరీర్‌ను పక్కనపెట్టి ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి అడుగుపెట్టిన పవన్ కళ్యాణ్, నష్టనష్టాల గురించి ఆలోచించకుండా ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగారు.2024 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో జనసేన పార్టీ 21 స్థానాల్లో పోటీ చేసి, అన్ని 21 స్థానాల్లో విజయం సాధించింది. ఈ ఫలితంతో, జనసేన పార్టీ 100% స్ట్రైక్ రేట్‌ను సాధించింది. 2024 ఎన్నికల్లో జనసేన పార్టీ కీలక విజయాన్ని సాధించింది. టీడీపీ, బీజేపీతో కూటమిగా కలిసి పోటీ చేసిన జనసేన, రాష్ట్ర వ్యాప్తంగా అనేక స్థానాల్లో ప్రభావం చూపింది. ఈ కూటమి వ్యూహాత్మకంగా పనిచేయడంతో, జనసేనకు ఎక్కువ శాతం ప్రజా మద్దతు లభించింది. ప్రత్యేకంగా యువత, రైతులు, మహిళలు, మధ్య తరగతి వర్గాలు పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని విశ్వసించి, పార్టీకి బలమైన మద్దతు అందించారు. ప్రత్యర్థి పార్టీల రాజకీయ పద్ధతులను అర్థం చేసుకుని, వాటికి తగిన విధంగా వ్యూహాలు రూపొందించడంలో పవన్ కళ్యాణ్ ప్రత్యేక నైపుణ్యం ఉంది. మునుముందు ఆయన రాజకీయంగా మరింత ఎత్తుకు ఎదుగుతారని ఆకాంక్షిస్తున్నట్లు వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుసునూరు నరసింహారావు, పుప్పాల వేణుగోపాల్, పురమా కాలేశ్వరరావు, దేవిరెడ్డి అజయ్ బాబు కోనేటి చంద్రమౌళి, జెర్రిపోతుల చంటిబాబు,వనపర్తి పద్మారావు, ప్రభాకర్, పెరుమాళ్ళ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే సౌమ్య కృషి

### కొప్పాకుల (ఏ వన్) శ్రీనివాసరావు



**నందిగామ, మార్చి 14, మేజర్ న్యూస్ :** ప్రజా నాయకులైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేస్తున్నారు అని పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు, 11వ వార్డు ఇన్చార్జి కొప్పాకుల (ఏ వన్) శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ నియోజకవర్గంలో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి తనదైన శైలితో వెంటనే సమస్యను పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తున్నారు.అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో సమయంలో ముప్పాళ్ళ పరిసర ప్రాంతాలలో ఆవుల మంద చందర్లపాడు మండలంలో పలు గ్రామాలలో పొలాలను నాశనం చేస్తుండగా ఈ సమస్యను ప్రస్తావించారు. అలాగే రహదారి ప్రమాదాలు, అగ్నిప్రమాద ఘటనలు, విషపు గాలుల ప్రభావం వంటి ఘటనలు చోటు చేసుకున్న సమయంలో బాధితులకు మొదటి గంటలో వైద్యం అందిస్తే ప్రాణాపాయం నుంచి తప్పించవచ్చని మంగళవారం నాడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆమె మాట్లాడారు.నందిగామ నియోజకవర్గం నేషనల్ హైవే జాతీయ రహదారితో అనుసంధానమై ఉందని, ఈ రహదారులపై నిత్యం ఏదో ఒక ప్రమాద ఘటన చోటు చేసుకుంటుండగా. క్షతగాత్రులు ప్రాణాలు కోల్పోతున్నారు. వందల సంఖ్యలో గాయాల పాలవుతున్నారు. ప్రమాద ఘటనల్లో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు నందిగామలో కమ్యూనిటీ ఆసుపత్రిలో ట్రామా కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని గౌరవ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ద్వారా కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నాడు 37 మంది సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులనుపంపిణీ చేశారు. గతంలో ఎంతోమందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులతో పాటు, ఎల్ ఓసిలను అందజేశారు.పట్టణంలో మంచినీటి సమస్యలను తలెత్తకుండా ముందస్తుగా ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. ఇలా ప్రతి సమస్యను తనదైన శైలితో పరిష్కారాన్ని కృషి చేస్తూ నియోజకవర్గాన్ని ముందుకు నడుపుతున్న సౌమ్యకి కృతజ్ఞతలు తెలిపారు.

## నందిగామలో చిన్నారుల హోలీ సంబరం



**నందిగామ, మార్చి 14, మేజర్ న్యూస్ :** పట్టణంలో పలు ప్రాంతాలలో ప్రాంతాలలో హోలీ పండుగ, హోలీ కేరింతలు ఆనందంగా నిర్వహించారు. సహజ రంగులు చల్లుకుంటూ చిన్నారు హుషారుగా గడిపారు. చిన్నారులు రంగులు పూసుకుంటూ డ్యాన్సు డీజే సౌండ్స్ తో హోరెత్తించారు. విధుల్లో ఉన్న పెద్దల దగ్గరికి వెళ్లి రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులు హోలీ కేరింతలు వారి ఆనందాలకు హద్దు లేకుండా పోయేసరికి వాళ్లను చూసిన ప్రతి ఒక్కరూ ఆనందపడ్డారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999